Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 363 పేజీలు 8 వెల : 5 గురువారం 12 జూన్ 2025

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

**ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు..**

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతర నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

**తారీఫ్**

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

# సుపరిపాలనకు ఏడాది

## నేడే తల్లికి వందనం ప్రారంభం


- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

### పేదల సేవలో...

- రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ
- 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు
- పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

### యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు

- రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ
- మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు




### రైతుకోసం

- పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి
- 90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్
- జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

### సామాజిక సంక్షేమం

- బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం
- 30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

# సుపరిపాలనలో తొలి అడుగు


4.1

## ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

- రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం
- జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు
- మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం
- బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్
- విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్
- కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్
- కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్
- విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ

### సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, TCS TATA CONSULTANCY SERVICES, ArcelorMittal, NVIDIA, LG, Reliance Industries Limited, XLRI, भारत इलेक्ट्रॉनिक्स BHARAT ELECTRONICS, DAIKIN, HCL, एनटीपीसी NTPC, TATA POWER, SUZLON POWERING A GREENER TOMORROW, LuLu



"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 363 పేజీలు 8 వెల : 5 గురువారం 12 జూన్ 2025






# విశాఖలో ఏవియేషన్ వర్సిటీ


## అధికారులతో సమీక్షలో చంద్రబాబు సూచన

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా చేస్తామంటోన్న విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు- పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖపట్నం సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ- విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. అయితే, విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు-ను పరిశీలించండి అని కేంద్ర పౌర విమానయాన శాఖకు సూచించారు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ -టె-ర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.. విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై ఆరా తీశారు..

నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ ఎయిర్‌పోర్ట్‌ల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ- విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ- ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా పాల్గొన్నారు..

## కూటమి సర్కార్ ఏడాది పాలన

### ఏడాది పాలనపై నేడు బాబు సందేశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.



2 లో

## మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు



2 లో

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

ఆందోళనలో తల్లిదండ్రులు



2 లో

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి

గాయని మంగ్లీపై కేసు నమోదు



2 లో

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన

మా హయాంలో రైతులకు స్వర్ణయుగం

రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం

పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్

కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం

రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది..



2 లో

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు

ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు

తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు

చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది

కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం

విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు

మీడియాతో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది.

## కెసిఆర్ నిబద్ధ రాజకీయనేత: హరీష్ రావు



హైదరాబాద్:తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.




2 లో

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

అధికార వర్గాల సమాచారం

భారత్‌లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు.

# రైతులకు అండగా కూటమి సర్కార్

ఏరువాక సందర్భంగా నాగలి పట్టిన అనిత



అనకాపల్లి:రైతు దేశానికి వెన్నుముక.. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు

# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

### నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

### గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు



హైదరాబాద్: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

**ఒంగోలు:** రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది
రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం..



కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు



**న్యూఢిల్లీ:** వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేదు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# బడిగంటలు మోగే వేళ.. సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పద్దాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు.
12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా



విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

రంగారెడ్డి:సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు




న్యూఢిల్లీ::దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్‌ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత



**నిజామాబాద్:** జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడ నుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ
పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లూనుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల
కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్థు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది.

ఉత్తేజిత దినపత్రిక




స్టేట్ గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా గారు, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు, జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య గారు, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు గారు



కల్లూరు మండలం తడకనపల్లె గ్రామ శివారులో ఏరువాక పౌర్ణమి దినోత్సవం సందర్భంగా జగన్నాథం అనే రైతు పొలంలో ఉల్లి విత్తనం వేస్తున్న సందర్భంగా అరక పట్టి పొలం దున్నుతున్న జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు గారు..పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు

# స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి , కమిషనర్ మౌర్య

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 11**



ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రశేపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరి ంటెం డెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజి నీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# తిరుపతి సహాయసంచాలకులుగా , శ్రీ N. వేలాయుధం ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 11:**



తిరుపతి సహాయసంచాలకులుగా , శ్రీ %N%. వేలాయుధం ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం తిరుపతిలోని స్థానిక కలెక్టరేట్లో ఉన్న 4 అంతస్తుల ఉన్న సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సహాయ సంచాలకులుగా ఈరోజు శ్రీ %N%.వేలాయుధం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో తిరుపతి, రాజంపేట, అనంతపురం ప్రాంతాలలో సమాచార పౌర సంబంధాల కార్యాలయాలలో డివిజనల్ పిఆర్ఓగా విధులు నిర్వహించారు. అనంతరం అనంతపురం, సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో %DIPRO% పదవులు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో%AD(DIPRO%) పదవులు నిర్వహిస్తూ,ఇటీవల ప్రభుత్వ బదిలి ఉత్తర్వులు మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వులు మేరకు ఈరోజు, తిరుపతి, సహాయ సంచాలకులుగా శ్రీ N. వేలాయుధం పదవి బాధ్యతలు చేపట్టారు.

# నిరంతర యజ్ఞంగా టిటిడి అన్నప్రసాద వితరణ

## దాత రూ. 44 లక్షలతో రోజంతా అన్నప్రసాద వితరణ

## రోజుకు 2.5 లక్షల మందికి అన్నప్రసాద వితరణ

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూన్11**



తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టిటిడి నిరంతర యజ్ఞంగా అన్నప్రసాద వితరణ ఉచితంగా చేస్తోంది. 1985, ఏప్రిల్ 6న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు చేతులమీదుగా టిటిడి ప్రారంభించింది. తదుపరి 1994, ఏప్రిల్ 1న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం ట్రస్టుగా, తర్వాత దీనిని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా నామకరణం చేశారు. మొదటగా తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరిగేది. ఇప్పటి వరకు శ్రీ వైంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు దాతలు దాదాపు రూ. 2,190 కోట్ల విరాళాలను అందించారు. ఎందరో దాతలు ఇచ్చిన నిధులతో నిర్విరామంగా అన్నప్రసాద వితరణ సాగుతోంది. వ్యక్తిగతంగా దాతల పుట్టిన రోజు, దాతల కుటుంబ సభ్యుల పేర్లతో, దాతల ట్రస్ట్ లు, కంపెనీల పేరుతో రూ.44 లక్షలు అందించవచ్చు. శ్రీవారి పుట్టిన రోజు అయిన శ్రవణా నక్షత్రం, శ్రీ పద్మావతీ అమ్మవారి పుట్టిన రోజు అయిన ఉత్తరషాఢ నక్షత్రం, పంచమితీర్థం, వైకుంఠ ఏకాదశి, శ్రీవారి, శ్రీపద్మావతీ అమ్మవారి ప్రత్యేక రోజులలో కూడా దాతలు విరాళంగా అందించవచ్చు. రూ. 44 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులు ప్రత్యేకంగా అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని టిటిడి కల్పించింది. విరాళం అందించే దాతల పేరును తిరుమల వెంగమాంబ అన్నప్రసాద భవనంలోని డిస్ ప్లే బోర్డులో ప్రదర్శిస్తారు. అదేవిధంగా ఒకరోజు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్నం భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తారు. తిరుమల, తిరుపతి, ఒంటిమిట్టలోని టిటిడి అన్నప్రసాదాలు వితరణ కేంద్రాల నుండి రోజుకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి సుమారు 2.5 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు.దాతలు రూ.44 లక్షలు అన్నప్రసాద వితరణకు విరాళం అందిస్తే, ఆ రోజంతా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1లోని 20, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ - 2లోని 31 కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరిలోని 9 కంపార్ట్ మెంట్లు, ఏటీసీ, ఎంబీసీ, టిబీసీ, పీఏసీ - 2, పీఏసీ - 4 కేంద్రాలు, శిలాతోరణం, కృష్ణతేజ వరకు బయటి క్యూలైన్లు, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్సులు, శ్రీగోవిందరాజ స్వామి ఆలయ అన్నప్రసాదరణ వితరణ కేంద్రం, రుయా ఆస్పత్రి, స్విమ్స్, మెటర్నిటి ఆస్పత్రి, బర్డ్, ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనం, ఒంటిమిట్టలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాద వితరణ చేస్తారు.ప్రతి రోజూ టిటిడిలో అన్నప్రసాదాల తయారీ, పంపిణీకి సుమారు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు. అన్నప్రసాదాలు విభాగంలో పలువురు శ్రీవారి సేవకులు సేవలు అందిస్తున్నారు. తద్వారా భక్తులు నుండి టిటిడి అన్నప్రసాదం విభాగం విశేష ఆదరణ పొందుతోంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

**కర్నూలు, జూన్ 11: ఉత్తేజిత ప్రతినిధి, జూన్11**

> **కర్నూలు జిల్లాలో వివిధ శాఖల ద్వారా 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు**
>
> **రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం**
>
> **పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం**
>
> **జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.బుధవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రూ.678.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 141 లక్షల రూపాయల వ్యయంతో కర్నూలు – అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250.00 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు – చిన్నటేకూరు – కె.నాగలాపురం – గూడూరు – సి. బెలగళ్ – ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా యావత్తు భారతదేశానికి ఒక స్ఫూర్తిదాయకంగా తడకనపల్లి గ్రామం నిలిచిందన్నారు. అని అటువంటి గ్రామంలో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు...జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, %APEWIDC, ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల ద్వారా 10 నెలల కాలంలోనే 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు చేశామన్నారు.. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు..పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. %వీ/రా% జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు.. అలాగే 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు.. రూ. 11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరు లో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.. గ్రీన్ కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ప 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.3 800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు...రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు.. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్యాల దగ్గర నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు కూడా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు.. అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు.. ఆస్తి హక్కు కల్పించి మహిళల అభివృద్ధికి ఎన్టీఆర్ కృషి చేశారని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు నాంది పలికారన్నారు..మహిళల కోసం గతంలో దీపం పథకం గ్యాస్ కనెక్షన్లు ఇప్పించాలని, ఇపుడు దీపం 2 పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నారన్నారు...విద్య, ఉద్యోగ విషయాల్లో కూడా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి నెల మొదటి తేదీన వివిధ రకాలైన పెన్షన్ లను రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ.15 వేల పెన్షన్ లను లబ్ధిదారుల గడప వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారుఅన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు.

# రానున్న రోజులలో ఈ ప్రాంతమంతా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు...

**కర్నూలుఉత్తేజిత ప్రతినిధి, జూన్11**


ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ దేశంలో 13 కేంద్రాలు గుర్తిస్తే అందులో ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రం ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు.. రానున్న రోజులలో ఈ ప్రాంతమంతా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు... గత ప్రభుత్వంలో అభివృధి పనులు ఏమి జరగలేదని, మన ప్రభుత్వం రాగానే అభివృద్ధి పనులు చాలా బాగా జరుగుతున్నాయన్నారు...జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా దాదాపు 2 వేల కోట్ల పనులను మంజూరు చేయగా అందులో దాదాపు 1600 కోట్లు పాణ్యం నియోజకవర్గంలోని ఈ రెండు మండలాల్లో ఉన్నాయన్నారు..ఓర్వకల్లు లో ఇండస్ట్రియల్ హబ్ లో 10 వేల ఎకరాల్లో ఒక 5 వేల ఎకరాలు కేంద్ర నిధుల కింద మరియు రాష్ట్ర ప్రభుత్వం కన్వెర్జెన్స్ తో ఒక పారిశ్రామిక నోడ్ ను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఇందుకు సంబంధించి 1100 కోట్ల రూపాయలతో టెండర్లు కూడా వేయడం జరిగిందన్నారు..ఇక్కడే ఎమ్ ఎస్ ఎం ఈ పార్కును ముఖ్యమంత్రి గత నెలలో వర్చువల్ గా ప్రారంభించారన్నారు.. అందులో ఇన్ఫ్రాస్ట్రక్చర్ మొత్తం సిద్ధమైందన్నారు.. అదే విధంగా 300 ఎకరాల్లో డ్రోన్ హబ్, దేశంలోనే పెద్ద ప్రాజెక్టుగా గ్రీన్ కో ప్రాజెక్ట్, అదే విధంగా జై రాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ కూడా వచ్చిందన్నారు..పత్తికొండలో 11 కోట్లతో ఏర్పాటు చేస్తున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పనులు 4 నెలల్లో పూర్తవుతాయన్నారు.. ఎమ్మిగనూరులో 77 ఎకరాల్లో టెక్స్టైల్ పార్కు, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలలో విండ్, సోలార్ ఎనర్జీకి సంబంధించి దాదాపు 1680 మెగా వాట్ లతో ప్రాజెక్టులు మంజూరు అయ్యాయన్నారు. రూ. 80 కోట్లతో సిసి రోడ్లు వేశామని, సీసీ రోడ్లను 100 శాతం పూర్తి చేయడంలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు.. రైతులకు సంబంధించి ఈ సంవత్సరం 8 వేల 500 ఫామ్ ఫండ్ లు శాంక్షన్ చేశామని, అందులో 2 వేల 600 పూర్తి అయ్యాయన్నారు.. ఆర్ %ఆ% బి రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చడానికి దాదాపు 20 కోట్లు ఖర్చు చేశారన్నారు. 8 కోట్ల రూపాయలతో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు అన్నిటిని మరమ్మతులు చేయించామన్నారు.. అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ మరమతులకు కూడా ఎంపీ నిధుల కింద కోటిన్నర రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు..ఇంటి పట్టా లేని వారు హౌసింగ్ కొరకు దరఖాస్తు వెంటనే చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు...పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించిన పెన్షన్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..



# దేశప్రజలందరికి అన్నం పెట్టే రైతన్న ఈ దేశానికి నిజమైన హీరో రైతన్న నీకు సలాం అన్న

ప్రతి రైతున్నని రారాజుగా చేయడమే చంద్రన్న ప్రభుత్వం ధ్యేయం రైతన్నలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు...డాక్టర్ మాచాని సోమనాథ్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచెమట చుక్కను చిందించి బీడుపడ్డ భూములను వ్యవసాయ భూములుగా మార్చి కష్టమొచ్చిన నష్టం వచ్చిన భూమాతను వదలక భూ తల్లిని నమ్ముకుని .ఈ దేశ ప్రజలందరికీ కడుపునిండా మూడు పూటలా అన్నం పెడుతున్న రైతన్న. నీకు సెల్యూట్ అన్న. ఇక రైతుకు కష్టాలు చంద్రన్న ప్రభుత్వంలో ఉండవు. బాబు గారు రైతుల కోసం అన్నదాత సుఖీభవ అంటూ ప్రతి రైతును ఒక రారాజుగా చేయడమే బాబు గారి లక్ష్యం. కాబట్టి ఆంధ్రప్రదేశ్లో ఉన్న రైతన్నలందరికీ మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న రైతన్నలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు.

# వైయస్ఆర్ సీపీ గొనెగండ్ల మండల నూతన కార్యాలయ ప్రారంభం



**గొనెగండ్ల, జూన్ 11:**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గొనెగండ్ల మండల కేంద్రంలో ఈరోజు మండల కన్వీనర్ శ్రీ కె.వి. కృష్ణ రెడ్డి గారు ప్రారంభించారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ కార్యాలయం నిర్మించబడిందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ భావజాలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లే విధంగా ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని నేతలు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిందన్నారు



పాణ్యం **ఉత్తేజిత ప్రతినిధి జూన్ 11**

ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిందన్నారు.. గతంలో ఎన్నడూ లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేటుతో 175 సీట్ల గాను 164 సీట్లను కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుందన్నారు.. అందుకే ప్రజలు మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మన ముఖ్యమంత్రి వర్యులు ఎంతో ముందు చూపుతో, ఆలోచనతో, కఠోర శ్రమతో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలోముందుకు తీసుకెళ్తా ఉన్నారన్నారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి వైపు రాష్ట్రం దూసుకెళ్తోందన్నారు.. గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చి వేయడం జరిగిందన్నారు.. పాణ్యం నియోజకవర్గం లో ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయలతో రోడ్లు వేయించడం జరిగిందన్నారు.. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ 16,347 పోస్టులకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు.. 204 అన్న క్యాంటీన్లు రన్ అవుతున్నాయన్నారు....ఇచ్చిన హామీ ప్రకారం మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల పెన్షన్ 4 వేల రూపాయలు చేశామని, అదే విధంగా 3 నెలల అరియర్స్ కలిపి మొత్తం 7 వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన ఘనత మన ప్రభుత్వం దే అన్నారు..

దీపం పథకం కింద ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నారన్నారు... తల్లికి వందనం కార్యక్రమం కింద జూన్ 14వ తేదీ నుండి ఎంతమంది పిల్లలు బడికి వెళ్తే అంత మంది పిల్లలకి సంవత్సరానికి 15000 తల్లి అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు.. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు..అలాగే అన్నదాత సుఖీభవ పథకం కూడా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొని రానుందన్నారు.. పాణ్యం నియోజకవర్గంలో ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు..ఆర్ అండ్ బి కింద 84 కోట్ల రూపాయల విలువగల పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.. ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్లనిర్మాణం, గోకులం షెడ్లకు 18 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలోని హాస్టల్స్ ఎస్సీ, బీసీ హాస్టల్ లకు 3 కోట్లతో మరమ్మతులు పూర్తయ్యాయన్నారు.%ఎ% కేజీబీవీ స్కూల్స్ నిర్మాణం కోసం ఐదున్నర కోట్లు శాంక్షన్ చేయించి మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు..ముఖ్యమంత్రి గారు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కర్నూలు పర్యటన కి వచ్చినప్పుడు మౌలిక సదుపాయాల కోసం 50 కోట్లు కేటాయించారన్నారు..

ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్ కోసం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వము మొదటి బడ్జెట్ లోనే 2 వేల 800 కోట్లు శాంక్షన్ చేసిందని, కొన్ని పనులకు టెండర్లు కూడా పిలిచారన్నారు.. ఓర్వకలు ఇండస్ట్రియల్ హబ్ ఎన్నో పరిశ్రమలు రావడానికి అవకాశం ఉందన్నారు. గడివేముల బైపాస్ రోడ్డు కూడా మంజూరు అయిందని, నియోజక వర్గానికి కావలసిన పనులను మంత్రి దృష్టికి తెచ్చారు. టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అనేది పరుగులు తీస్తుందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు రాత్రి పగలు తేడా లేకుండా డెవలప్మెంట్ మీద

దృష్టి పెట్టారన్నారు.. అందులో భాగంగా ఈరోజు ఇక్కడ జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించుకుంటున్నామన్నారు...అనంతరం నూతనంగా శాంక్షన్ చేసిన వితంతువు పెన్షన్ ఆర్డర్ లను ఇంచార్జి మంత్రి మహిళలకు అందచేశారు.. అనంతరం స్వయం సహాయక సంఘాలకి సంబంధించి బ్యాంక్ లింకేజ్ ద్వారా 19 స్వయం సహాయక సంఘాలు 186 మంది సభ్యులకు 2 కోట్ల 46 లక్షల రూపాయల మెగా చెక్ ను ఇంచార్జ్ మంత్రి, కర్నూలు ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు.. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, సర్పంచ్ షేక్ బీబీ, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి , కమిషనర్ మౌర్య

**తిరుపతి: ఉత్తేజిత ప్రతినిధి జూన్ 11**

ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా



సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్

అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# నియోజవర్గంలో ఎమ్మెల్యే గిత్త సుడిగాలి పర్యటన...!



**2029 నందికొట్కూరు లో టిడిపి జెండా ఎగరాలి**

**పల్లె పండుగ పేరుతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పాఠశాల విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం**

**ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పడితే చర్యలు**

**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి జూన్ 11**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికై కేంద్రం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం నిధులను గంటలోపే కాజేసిన దొంగ వైయస్ జగన్ అంటూ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఎద్దేవా చేశారు. బుధవారం రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి జూన్ 12న ఏడాది పూర్తి చేసుకున్న తరుణంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమం నియోజవర్గంలోని పలు గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ , శంకుస్థాపన ,ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నందికొట్కూరు నుండి అల్లూరు మీదుగా వడ్డెమాన్ మరియు బ్రాహ్మణకొట్కూర్ వరకు నాబార్డ్ మరియు ఎస్.హెచ్ ప్లాన్ కింద ఐదు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు . విస్తరణకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా పగిడ్యాల మండల పరిధిలోని గ్రామపంచాయతీకి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ అభివృద్ధి పనులకు దాదాపు కోటి రూపాయలు చేసి మంజూరు చేసి పనులను నేడు ప్రారంభించడం సంతోషమన్నారు. జూపాడు బంగ్లా మండలంలో కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలకు డార్మెంటరీ ఆరు అదనపు గదుల నిర్మాణం కోసం రెండు కోట్ల యాభై ఐదు లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. పాములపాడు మండలంలోని తుమ్మలూరు గ్రామపంచాయతీ నందు అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామ సచివాలయం వరకు 34.5 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు

తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.అందులో భాగంగానే అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యంతో భోజనం అందిస్తామన్నారు . పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న రేషన్ సరుకులను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని ఆయన అధికారులకు సూచించారు. నియోజవర్గంలో ఫ్యాక్షన్ వద్దు అభివృద్ధి ముద్దు అనే నినాదంతో గ్రామాల్లో అభివృద్ధి కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గత ఎన్నికల ముందు జగన్ 3000 పెన్షన్ అందిస్తానని చెప్పి వెయ్యి రూపాయలు పెంచడం కోసం ఐదు సంవత్సరాలు పట్టిందని పెద్ద దద్దమ్మ జగన్ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి నియోజవర్గంలో టిడిపి జెండా ఎగరవేయాలని , ప్రజా ప్రతినిధులు , నాయకులు ,కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్,లు, ఎంపీడీవోలు ,సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ ఋణాలపై అవగాహన సదస్సు -ఎస్బీఐ



**గోనెగండ్ల:-ఉత్తేజిత ప్రతినిధి జూన్ 11**



వ్యవసాయ ఋణాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలు గా చీఫ్ మేనేజర్ టీ.నరేష్ బాబు,డ్యూపీటి మేనేజర్ కౌసల్య , ఫీల్డ్ ఆఫీసర్లు జాకబ్, మధుమనోహర్, రాజు కూమార్, వంశీ, హాజరు అయ్యారు.ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ టి.నరేష్ బాబు మాట్లాడుతూ బ్యాంకులో సకాలంలో క్రాఫ్ లోన్ రీన్వల్ చేసుకోవాలని సూచించారు.అలాగే కొత్త క్రాఫ్ లోన్ లు,మార్టిగేజ్ లోన్,పోదుపు రుణాలు, స్వయం సిద్ధ రుణాలు, వ్యాపార రుణాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఖాతాదారులు తమ మొండి బాకీలను ఓటిఎస్ పద్దతి (వన్ టైం సెంటిమెంట్) ద్వారా వీలైనంత త్వరగా సెంటిమెంట్ చేసుకోవల సినదిగా కోరడమైనది.అలాగే పీఎంజేజేబీవై 436/రూపాయలకు 2లక్షల భీమా, పీఎంకే ఎస్బివై 20రూపాయాలకు 2లక్షల రూపాయలు భీమా సౌకర్యం చేసుకోవాలని కోరారు.అలాగే ప్రమాద భీమా పాలసీ

సంవత్సరానికి 2000/-రూపాయాలు రోజుకు కేవలం 6రూపాయాలు తో,40లక్షల ప్రమాద భీమా, రోడ్డు ప్రమాదం, కరెంట్ షాక్, వరదలు, భూకంపం, పాముకాటు,

తేలు కాటు, ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తే నామినికి 40లక్షల భీమా సౌకర్యం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివ, శంకర్, సద్దాం,ఉమర్, అక్బర్, బ్యాంకు బీసీలు ప్రతాప్,నరసన్న విఓఏలు, రైతులు,ఎస్ రహుమ్ తుల్లా,టామాట ఉసేన్, రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**బిటి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

**త్రాగునీటి ట్యాంక్ నిర్మాణం కొరకు భూమిచేసిన కెడిసిసి బ్యాంక్ చైర్మన్**

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 11**



కూటమి ప్రభుత్వ పాలనలోనే గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశరానందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని పలుకు దొడ్డి గ్రామంలో కేడిసిసి బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి సి.బెళగల్-సంగాల బీటీ రోడ్డు నిర్మాణం మరియు సి.బెళగల్ గ్రామపంచాయతీలో జల జీవన్ మిషన్ కింద ట్యాంక్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో , కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సారధ్యంలో కోడుమూరు తాలూకాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. సి.బెళగల్ మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీరు, రోడ్ల నిర్మాణానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. సి.బెళగల్ నుండి పలుకు దొడ్డి మీదుగా సంగాల వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలను మంజూరు చేశామని, అలాగే సి.బెళగల్ గ్రామపంచాయతీలో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం కొరకు 90 లక్షల రూపాయలను మంజూరు చేశామని, నిర్మాణం చేపట్టిన పనులు నిర్ణిత సమయంలో పూర్తిచేసి ప్రజలకు కష్టాలు తీర్చాలని తెలిపారు. ప్రభుత్వ హాయంలో సి.బెళగల్ మండలంలో ఒక్క గ్రామాన్ని కూడా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో నేడు రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. అన్ని అడ్డంకులు ఎదురైనా ఈనెల 12వ తేదీన తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 15 వేల రూపాయలు ఇస్తామని తెలిపారు. అనంతరం కే డిసిసిబ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగుల పింఛన్ల పెంపు జరిగిందని, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల విడుదల చేసిందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయంలోనే సి.బెళగల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నాడు ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు తీర్చిదిద్దారని తెలిపారు. అలాగే గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కోడుమూరు నియోజకవర్గంలో తిరుగులేని మెజార్టీ సాధించిందని, అందుకు కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇద్దరు స్థానికులు కావడంతో కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి సమస్యను అధిష్ఠానం దృష్టికి చేరవేసి కోడుమూరు అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి సి.బెళగల్ మండలంలో ఇప్పటివరకు 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాలలో ఒక్క అభివృద్ధి పనులు కూడా చేపట్టలేదని, తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరుగా మారిందని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ గా తనను ఎన్నిక ఎన్నిక చేసిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి, తెలుగుదేశం పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఈ కర్రెన్న, ఎంపీడీఓ రాణెమ్మ, ఎంఈఓ ఆదాం భాష,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, ఏ.ఓ మల్లేష్ కుమార్, ఏపీఎం రమేష్, ఏపీఓ రామన్న, ఎస్ఓ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బి చంద్రశేఖర్, ఎంపిటిసి ఈరన్న గౌడ్ తెలుగుదేశం నాయకులు పోలకల్ అమర్నాథ్, చిన్న తిమ్మప్ప, ధనుంజయ,భీమన్న, ముడుమాల ఆర్. పౌలు, ఆయా గ్రామాల సర్పంచులు, తెలుగుదేశం కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# జలుబు, ఫ్లూ తగ్గించే.. యోగాసనాలు ఇవే..!






వానాకాలం అంటే చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. అయితే, వర్షాకాలం వ్యాధుల కాలం అంటుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యాలూ ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారు. నిజానికి, ఈ కాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో అనారోగ్యాల ఎక్కువగా ఎటాక్ చేస్తూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందడానికి హెర్బల్ డ్రింక్స్ తీసుకోవడం, ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన పీల్చడం, సూప్స్ తాగడం వంటి ఇంటి చిట్కాలను ఫాలో అవుతూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి త్వరగా బయటపడటానికి యోగాసనాలు ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. బాలాసనం వేయడానికి ముందుగా చాప మీద మోకాళ్లపై కూర్చోవాలి. ఆ తర్వాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం నేలకు తగిలేలా ముందుకు వంగాలి. తర్వాత రెండు చేతులను ముందుకు పూర్తిగా చాపాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. శరీరాన్ని పూర్తిగా విశ్రాంతి తీసుకోనివ్వాలి. శ్వాస మీద ఏకాగ్రత పెట్టి, శరీరం, మనస్సు ఫ్రీ చేసుకోవాలి. ఈ భంగిమలో కనీసం 30 సెకన్ల పాటు ఉండాలి.

ఉష్ట్రాసనం.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా.. మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. కనీసం 20 క్షణాలు ఉండగలిగితే మంచిది. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి. హలాసనం.. హలాసనం వేయడానికి ముందుగా మ్యాట్‌పై పడుకుని నేలపై చేతులను సమాంతరంగా చాపాలి. ఇప్పుడు నడుము కింది భాగాన్ని మెల్లిగా పైకి లేపుతూ తలకు పై భాగంలో కాళ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్లు ఉండి.. సాధారణ స్థితికి రండి. భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. మోచేతులు నేలకు ఆని ఉండేలా చూసుకోవాలి. కొద్దిసేపయ్యాక శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

# ఫ్రెండ్స్‌లా ఎలా ఉండాలో చెప్పిన అత్తలు..!






చాలామంది అత్తాకోడళ్ల మధ్య.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కోడలు తన కొడుకును ఎక్కడ కొంగున కట్టేసుకుంటుందనే భయం అత్తది, అత్తగా తనపై పెత్తనం చెలాయిస్తుందన్న ఆందోళన కోడలిది. వీళ్లిద్దరి మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ జరుగుతూనే ఉంటుంది. కొందరి ఇళ్లల్లో ఈ ఇద్దరి మధ్య పెద్ద.. పెద్ద యుద్ధాలే జరిగిపోతాయ్. కష్టమైన, క్లిష్టమైన కోడళ్లతో ఎలా మెలగాలో.. అత్తలు మనతో పంచుకున్నారు.

వేరేగా ఉండమన్నా.. నా కొడుకుది లవ్ మ్యారేజ్. అతను వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు.. కాబట్టి మా సిద్ధాంతాలు, సంస్కృతులు చాలా భిన్నంగా ఉంటాయి. నేను, నా కొడలిని కూతురుగానే భావించాను.. ఎందుకంటే నాకు ఇద్దరు కొడుకులు, నాకు అమ్మాయిలు లేరు. మా ఇంటికి ఒక అమ్మాయి రావడం చాలా సంతోషంగా అనిపించింది. కానీ నాకు స్వార్థపూరిత, ఇమ్‌మెచ్యూర్ కోడలు దొరికిందని కొన్ని రోజుల్లోనే అర్థమైంది. తన చాలా తప్పులు చేసేది, అవి తప్పులని మా అబ్బాయికి కూడా తెలుసు. కానీ, తనను ఏమి అనేవాడు కాదు. ఒక రోజు నాకు, మా కోడలికి పెద్ద గొడవ జరిగింది. ఆ గొడవ ఎంతకు దారి తీసిందంటే.. మా అబ్బాయిని వేరేగా ఉండమని చెప్పేంతగా. తనను వేరే కాపురం వెళ్లమనడం చాలా బాధగా అనిపించింది. కానీ ఇది ఒక్కటే మార్గం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచాయి. మా అబ్బాయి పెళ్లి అయ్యి 7 ఏళ్లు అయింది. ఇప్పుడు మేము చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నాం.

టిట్ ఫర్ టాట్.. మొదట్లో నా కోడలు, నేను చాలా ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. తను నాతో చాలా మంచిగా ప్రవర్తించేది.. రాను రాను తన అసలు రంగు చూపించడం మొదలుపెట్టింది. మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు.. దీంతో నేను తను ఎలా యాక్ట్ చేస్తుందో, నేను అలాగే నటించడం స్టార్ట్ చేసేతత. రెండు వారాల తర్వాతా.. తను తిరిగి ట్రాక్‌లోకి వచ్చింది





**మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు..**

కూతురిలా చూసుకోవాలి.. కోడలితో అంత ఈజీ కాదని నా ఫ్రెండ్స్ నన్ను హెచ్చరించే వాళ్లు. కానీ, నేను కోడలితో చాలా సంతోషంగా ఉన్నాను. నా కోడలిని నేను కూతురిలా చూసుకుంటా, తను కూడా నాతో ఫ్రెండ్లీగా ఉంటుంది. తను మాతో చాలా హ్యాపీగా ఉంటుంది. చిన్నచిన్న తగాదాలను, సమస్యలను వెంటనే పరిష్కరిస్తుంది. ఇంటి ఆనందానికి సంబంధించిన అంశాలను చూసుకుంటుంది.

తప్పుగా అర్థం చేసుకున్నా.. నా కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మా అమ్మాయి, నా భర్త, మా మామగారు కూడా తన పార్టీకి మారిపోయారు. ఆమె ఏమి చేసినా తెగ పొగిడేవారు, తన వంటను ఎంతో మెచ్చుకునేవారు.. నా వంట కంటే కూడా బాగుందని పొగడ్తలతో ముంచేసేవారు. నాక చాలా అసూయగా అనిపించింది. రెండుమూడేళ్లు నేను ఆమెను అసహ్యించుకున్నాను. ఆ తర్వాత.. నా తప్పు నాకు తెలిసొచ్చింది. నేను ఆమెతో పోటీ పడటం మానేయాలని నిర్ణయించుకున్నాను. ఈ మార్పు మా బంధాన్ని బలపరిచింది. నా ఒత్తిడి దూరం అయ్యింది, నేను రిలాక్స్ అయ్యాను. ఇప్పుడు మేమిద్దరం తల్లీకూతుర్లులా మారిపోయాం.

కౌన్సెలింగ్ వెళ్లాం.. మొదట్లో నాకు, నా కోడలికి అంతగా పడేది కాదు. నాకు ఇంట్లో నెగిటివిటీ ఉండటం ఇష్టం ఉండదు. నేను సమస్య పరిష్కారం కోసం గూగుల్ చేశాను. నేను ఆమెతో కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. దీనికి ఆమె కూడా ఒప్పుకుంది. మేమిద్దరం కలిసి కౌన్సెలింగ్ సెషన్‌లకు వెళ్లాం. ఇప్పుడు మా మధ్య బంధం చాలా అందంగా మారింది. మా మధ్య అపార్థాలు తొలగాయి. ఇప్పుడు నేను, నా కోడలు చాలా హ్యాపీగా ఉంటున్నాం.

# కాఫీ ఇలా తాగితే బరువు తగ్గుతారట..







బరువు తగ్గడానికి చాలామంది ట్రై చేస్తారు. కానీ, హెల్దీ వేలో ఉంటే ఇంకా బావుంటుంది. అలాంటి ఓ హెల్దీ వెయిట్‌లాస్ డ్రింక్ చూద్దాం.బటర్ కాఫీ, బుల్లెట్ ప్రూఫ్ కాఫీలు. వెయిట్‌లాస్ డ్రింక్స్‌లో ఇవి ఒకటి. ఇలాంటి డ్రింక్స్ మీరు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలాంటి డ్రింక్స్‌లోబ్రకోలీ కాఫీ కూడా ఒకటి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారట. మరి ఇది ఎలా తయారుచేస్తారు..

బ్రకోలీలో పోషకాలు.. బ్రకోలీలో ఫైబర్, విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం బాడీలోని కొవ్వుని కరిగించి బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిని కాఫీ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్స్, ఫైబర్స్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్‌లు ఉంటాయి. బెనిఫిట్స్.. బ్రోకలీలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలని తగ్గించి మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో ఉండే యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌ని తగ్గిస్తుంది. బ్రకోలీని గుండె జబ్బులు, క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# నానబెట్టి తింటే సమస్యలు దూరం



డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటంటే..



సంతానోత్పత్తి.. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.

మలబద్ధకం.. మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.

షుగర్ కంట్రోల్.. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

చర్మానికి మంచిది.. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది. బరువు తగ్గడానికి.. చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

# ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..?

ప్రపంచ జనాభాతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెల్‌ఫోన్‌ల సంఖ్యే ఎక్కువంట. అంతలా పెరిగిపోయింది ఫోన్ వాడకం. ఫోన్ వచ్చిన కొత్తలో.. కేవలం మాట్లాడుకోవడం కోసమే వాడేవారు. మరి ఇప్పుడు.. బ్యాంక్ లవాదేవీలు, షాపింగ్, సినిమాలు చూడటం, ఫోటోలు, వీడియోలు తీయడం ఇలా దాదాపు అన్ని పనులు ఫోన్‌తోనే జరిగిపోతున్నాయి. అయితే చాలామందికి ఫోన్ వాడకంలో కంట్రోల్‌లో ఉండదు. పొద్దున లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకూ ఫోన్ వాడుతూనే ఉంటారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్నవారితో అవసరమే ఉండదు. అసలు చుట్టూ ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. ఇలా విచ్చలవిడిగా ఫోన్ వాడితే.. అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కళ్లు అలసిపోతాయ్.. ఫోన్ ముందేసుకుని.. గంటల గంటలు గడిపేతే.. కళ్లు అలసిపోతాయ్. అదే పనిగా డిజిటల్ స్క్రీన్ చూడటం వల్ల కళ్లు పొడిబారడం, అస్పష్టమైన దృష్టి, తలనొప్పి, అలసట వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫోన్ అతిగా వాడితే.. దృష్టి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఫోన్ పక్కన పెట్టుకుని పడుకుంటున్నారా.. అయితే వెరీ రిస్క్..

నిద్రలేమి.. ఫోన్ అతిగా వాడితే.. నిద్రలేమి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. నిద్రలేమి అనేక తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది.

మెడ, వెన్నునొప్పి..రోజంతా ఫోన్ వాడితే.. మెడ, వెన్నెముక ఎక్కువ సేపు వంగే ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలతో పాటు మెడ, వెన్నునొప్పికి కారణమవుతుంది.

సెల్‌ఫోన్ ఎల్బో.. చేతిలో సెల్‌ఫోన్‌ను వాడుతుంటే సెల్‌ఫోన్ ఎల్బో వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు చేతిని మలుస్తూ ఉంటారు. ఎక్కువగా వాడినప్పుడు కూడా చేతిని ఒకే కోణంలో ఉంచుతుంటారు. దీని వల్ల మోచేయి దగ్గర ఉండే అల్నార్ నరం ఒత్తిడికి గురౌతుంది. దీంతో చేతికి తిమ్మిర్లు వస్తుంటాయి. మణికట్టు నుంచి మొదలు మోచేయి వరకూ నరం నొప్పి వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే ఫోన్ మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం ఒకే చేతితో పట్టుకోకూడదు.

వేళ్ల నొప్పి.. ఫోన్‌లో ఎక్కువసేపు టైప్ చేయడం, స్వైప్ చేయడం, పట్టుకోవడం వల్ల మన మణికట్టు, వేళ్లు, బ్రొటనవేళ్లలో స్నాయువు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ వంటి రిపీట్ స్ట్రెయిన్ ఇంజరీస్ ఏర్పడవచ్చు.

మానసిక ఆరోగ్యం దెబ్బతిం టుంది.. పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి ఫోన్‌లో వెతుకుతూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, (తప్పిపోతాననే భయం) వంటి సమస్యలు ఎదురవుతాయి. మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం, నిరంతరం ప్లగ్ ఇన్ చేయడం మన మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

**అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**


**ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ**

**11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల**

**కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి**



**విజయవాడ:** మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒః్ఆ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.



# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

తిరుమల,: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగు తోంది. మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో స్వామివారి ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. దీంతో వెంకన్న సర్వ దర్శనానికి టోకెన్ పొందిన భక్తులకు 18 గంటల సమయం పడుతుంది. సోమవారం 84,258 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 35,776 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 3.90 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

# కొమ్మినేనికి బిగ్ షాక్

**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

గుంటూరు: అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షా యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం

ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు- తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

# అమరావతి మహిళలపైకు వ్యాఖ్యలు

**సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్**

**మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం**

**న్యూఢిల్లీ:** అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి



వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమా నిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణం రాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.

# అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్యు అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమికోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి.

# వ్యవసాయ విధానంలో లోపం

న్యూఢిల్లీ: కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు

పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు.. క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానా కాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి. కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.



తుపానుకు వరి పంట తడిసి ముద్దవడంతో చేలో దిగాలుగా విజయనగరం జిల్లా బొండపల్లి మండలం గొట్లాం గ్రామానికి చెందిన రైతు గురునాయుడు



అనంతపురం జిల్లా సోమలదొడ్డి వద్ద తడిచిపోయిన



బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చినపులివర్రులో

# ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న సమయం



## ముందస్తు ఏర్పాట్లో అధికార గణం

**హైదరాబాద్:** మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్తామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం

### ఏటేటా పెరుగుతున్న సమస్యలు

### కార్పోరేట్ స్కూళ్లకు మేలుచేసే చర్యలు



హైదరాబాద్: పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఏటేటా బంద్‌లు,ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని, ఎంఈవో పోస్టులను భర్తీ చేయడం విస్మరించిందని అంటున్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని, అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాలల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్వాహణ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాసే రీతిలో వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. ప్రభుత్వమే విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగడం లేదన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వసతుల లేమి సౌకర్యాల కరువుతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఉపాధ్యాయుల కొరత నేటికి తీరలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యపు ధోరణి విడనాడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుదలకు తక్షణమే చర్యలు చేపట్టనున్నారు. లేని పక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. మరోవైపు పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. 12న పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల తెరుఉకున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు సర్కారు బడుల్లో సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు తెరిచి మూడు వారాలు దాటినా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందడంలేదు. ఏటా ఇదే తంతు కొనసాగుతోంది. దీంతో బోధనకు ఆటంకం కలుగుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్త కాలను సమకూర్చేవారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక హెచ్‌ఎంలు వాటిని తీసుకువెళ్లి విద్యార్థులకు అందించేవారు. కాగా ప్రస్తుతం పుస్తకాలు సగం వరకే రావడంతో వచ్చిన వాటిని అయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇవి కాక టాయ్‌లెట్‌లు మంచినీరు, కాంపాండ్ వాల్ నిర్మాణాల వంటి సమస్యలు ఉండనే ఉన్నాయి. వీటిని గ్రామాల వారీగా గుర్తించ పరిష్కరించాల్సి ఉంది. అప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయ.



# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

### ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

హైదరాబాద్:తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్‌ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు.




గుంటూరు: వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కోనుగోళ్లకు ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి.నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటంగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా కూలి కలిపితే బస్తాకు వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోతున్నారు. ఆర్‌బీకేలలో ఇంకా పూర్తి స్థాయిలో కోనుగోలు చేయడంలేదు.

# నరసింహస్వామి సేవలో మంత్రి అడ్లూరి

ధర్మపురి: మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనకు రెండు కళ్లు అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెప్పారు. శ్రీధర్ బాబు, జీవన్ రెడ్డి సహాయ సహకారాలతోనే తాను ఇంతటి వాడిని అయ్యాను అని తెలిపారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు వచ్చిందని, తప్పకుండా ప్రజలకు సేవ చేస్తా అన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి దక్కిన విషయం తెలిసిందే. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... 'మంత్రి శ్రీధర్ బాబు,
మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాకు రెండు కళ్లు. వారి ఇద్దరి సహాయ సహకారాలతోనే నేను ఇంతటి వాడిని అయ్యాను. ఒక సామాన్య కార్యకర్తను అయిన నేను ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దయతో, ధర్మపురి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే, విప్, మంత్రిని అయ్యాను. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం వచ్చింది, తప్పకుండా ప్రజలకు సేవ చేస్తా. ఎన్నో కష్టాలను ఓర్చుకొని నాకు వెన్నుదన్నుగా ఉన్న ధర్మపురి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలకు నా ధన్యవాదాలు' అని తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసు



**అనంతపురం:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లిలో ఓ మైనర్ బాలికపై రెండేళ్లుగా వేర్వేరుగా 14 మంది కామాంధులు అత్యాచారం చేసిన ఘటనల తీవ్ర కలకలం రేపుతోంది.. అయితే, ఈ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది.. గతంలోనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. తాజాగా, మరో ఏడుగురు నిందితులు అరెస్ట్ చేసిన రామగిరి పోలీసులు.. పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ ఎదుట నిందితులను హాజరుపరిచారు.. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వీ రత్న మాట్లాడుతూ.. మైనర్ బాలిక అత్యాచారం కేసులో పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వానికి ఆపాదిస్తూ కొన్ని మీడియాలు తప్పుడు కథనాలు రాయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.. జిల్లాలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. జిల్లాలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా క్రైమ్ రేట్ 31 శాతం తగ్గినట్టు వెల్లడించారు. కాగా, మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారానికి ఒడిగట్టారు కామాంధులు.. రెండేళ్లుగా బాలిక శరీంపై దాడులు చేస్తూ.. అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారు.. ఇక, రెండేళ్లు మౌనంగా ఆ కామాంధుల శారీరక, మానసిక హింసను భరిస్తూ వచ్చిన ఆ బాలక.. తట్టు-కోలేక చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్టు- అయ్యింది.. శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో మైనర్ బాలికపై గత రెండేళ్లుగా వేర్వేరుగా.. పలుమార్లు అత్యాచారం చేశారు కామాంధులు.. ఆమె ప్రైవేట్ పార్ట్స్ బలవంతంగా టచ్ చేస్తూ.. శరీరంపై దాడులు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తూ.. పైశాచిక ఆనందం పొందారులు.. అయితే, మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామగిరి పోలీసులు. ఈ అత్యాచార కేసును ఛేదించారు.. అందులో ఆరుగురిని అరెస్ట్ చేశారు.. ఇక, తాజాగా, మరో ఏడుగురిని అరెస్ట్ చేయడంతో.. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ అయినవారి సంఖ్య 13కు చేరింది..

# పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్

హైదరాబాద్: పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్ఛినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు-
వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.



# హిమాలయాల్లో అఘోర ప్రళయ తాండవం..

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తున్న 'అఖండ 2' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. 'అఖండ' సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా టీజర్ విడుదలైంది. శివుడి అనుమతి గురించి పవర్ఫుల్ డైలాగ్‌లతో టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. థమన్ నేపథ్య సంగీతం అద్భుతంగా ఉంది. అఘోర పాత్రలో బాలకృష్ణ రెండు విభిన్న రూపాల్లో కనిపించనున్నారు. సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానుంది.

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'అఖండ 2'. ఇది బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచిన 'అఖండ' సినిమాకి సీక్వెల్. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో అప్డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వారి కోసం చిత్ర యూనిట్ లేటెస్టుగా 'అఖండ 2' టీజర్ ను రిలీజ్ చేసారు.

"నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడు కూడా కన్నెత్తి చూడడు.. నువ్వు చూస్తావా" అంటూ పవర్‌ఫుల్ డైలాగ్ తో ప్రారంభమైన 'అఖండ 2' టీజర్ గూస్ బమ్స్ తెప్పించేలా ఉంది. ఎస్. థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలిచింది.మొదటి భాగానికి మించి ఈ సినిమా ఉంటుందని టీజర్ తోనే శాంపిల్ గా చూపించారు. అఘోర పాత్రను రెండు వేర్వేరు లుక్స్ లో చూపించి ఇంట్రెస్ట్ క్రియేట్ చేసారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు 25న విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసారు.



# ఇంతకంటే ఇంకేం అడగగలను?

నయనతార తాజాగా తన పెళ్లి రోజు సందర్భంగా క్యూట్‌గా పోస్ట్ వేశారు. తన భర్త గురించి, తన ఫ్యామిలీ గురించి చెబుతూ వేసిన పోస్ట్, షేర్ చేసిన ఫోటోలు చూస్తే అందరూ ఫిదా అవ్వాల్సిందే. ఎంత అన్యోన్యమైన దాంపత్యం, కుటుంబం అని అంతా అనుకోవాల్సిందే. ఇక నయన్ వేసిన పోస్ట్, అందులోని ప్రేమ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం నయన్ ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి.

నయనతార, విఘ్నేశ్ శివన్ డేటింగ్, ప్రేమ, పెళ్లి, పిల్లలు ఇలా ప్రతీ టాపిక్ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. నేనూ రౌడీనే అనే మూవీతో ఈ ఇద్దరి మధ్య పరిచయం, స్నేహం మొదలైంది. కొన్నేళ్ల డేటింగ్ కాస్తా ప్రేమగా మారింది. ఇక పెళ్లి వరకు వచ్చే సరికి ఎన్నో వివాదాలు, ఇంకెన్నో ట్విస్టులు వచ్చాయి. మధ్యలో వీరిద్దరి బ్రేకప్ అంటూ వార్తలు రాశారు. ప్రత్యేక పూజలు చేస్తున్నారని రాసుకొచ్చారు. ఇక చివరకు నయన్ పెళ్లి కూడా పెద్ద కాంట్రవర్సీగా మారింది. తిరుమలలో జరిగిన ఫోటో షూట్ కూడా వివాదంగా నిలిచింది. అలా నయన్ పెళ్లి (జూన్ 9) జరిగిన క్షణం నుంచి ఏదో ఒక కాంట్రవర్సీలో ఇరుక్కుంటూనే ఉన్నారు. ఇక ఇప్పుడు తన మ్యారేజ్ యానివర్సరీ సందర్భంగా నయన్ వేసిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.

మనంలో మనం ఎవరం ఎక్కువగా ప్రేమిస్తామనే విషయంలో ఆశ్చర్యపోతోంటాం.. ఆ ప్రశ్నకు మాత్రం ఎప్పుడూ మన మధ్య సమాధానం దొరకలేదు.. మన బంధం గురించి వివరించలేం.. నువ్వే నా సర్వస్వం, ప్రపంచం.. ఇద్దరం కాస్తా నలుగురం అయ్యాం.. ఇంత కంటే ఎక్కువగా నేనేం అడగలను.. ప్రేమంటే ఏంటో.. ప్రేమ ఎలా ఉండాలో నువ్వే నాకు నేర్పించావు.. చూపించావు.. హ్యాపీ యానివర్సరీ మై పార్ట్నర్ అంటూ నయన్ పోస్ట్ వేశారు.

ఇక నయన్ ప్రస్తుతం వివాదాలతోనే ఎక్కువగా ట్రెండ్ అయ్యారు. నెట్ ఫ్లిక్స్‌లో వచ్చిన మ్యారేజ్ డాక్యుమెంటరీ, దాని మీద ధనుష్ వేసిన కేసు, వాటిపై నయన్ రియాక్ట్ అయిన తీరు.. పరోక్షంగా ధనుష్, నయన్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ గురించి అందరికీ తెలిసిందే. రీసెంట్‌గా కుబేర ఈవెంట్లో కూడా ధనుష్ పరోక్షంగా కౌంటర్లు వేసినట్టు అనిపించింది. తన మీద కావాలనే కొందరు నెగెటివిటీ స్ప్రెడ్ చేయాలని చూస్తున్నారంటూ ధనుష్ ఆరోపించారు.

అలా నయన్ మాత్రం ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీతో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటారు. ఇక తాజాగా నయన్ మీద ఉన్న ఓ పెద్ద అపోహ అందరికీ తొలిగిపోయింది. ప్రమోషన్స్‌కి నయన్ రాదు అని అంతా అనుకునేవారు. కానీ చిరు అనిల్ ప్రాజెక్ట్ కోసం నయన్ ప్రమోషన్స్‌లో భాగం అయ్యారు. హీరోయిన్ అనౌన్స్మెంట్ వీడియోతోనే నయన్‌ను ప్రమోషన్‌లోకి అనిల్ రావిపూడి దించి అందరినీ ఆశ్చర్యపోయారు. ఇలా చిరు ప్రాజెక్ట్ కోసం అనిల్ రావిపూడి పడే కష్టం అందరినీ కదిలిస్తోంది. స్టార్టింగ్ నుంచే వెరైటీ ప్రమోషన్స్‌తో అనిల్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

# మోహన్ బాబు ముందు నోరుజారేసిన సప్తగిరి...



మోహన్ బాబు అండ్ టీం కన్నప్ప ప్రమోషన్స్ కోసం బాగానే కష్టపడుతోంది. గుంటూరులో రీసెంట్‌గానే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కన్నప్ప టీం అంతా కూడా గుంటూరుకి వెళ్లింది. ఇలా వెళ్లే క్రమంలో ఎయిర్ పోర్టులో ఆసక్తికరమైన ఘటన జరిగింది. సప్తగిరి, మోహన్ బాబు, విష్ణు మధ్య చిన్నపాటి సరదా సంఘటన జరిగింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

మోహన్ బాబు, మంచు విష్ణు ప్రస్తుతం కన్నప్ప కోసం బాగానే కష్టపడుతున్నారు. జూన్ 27న కన్నప్ప మూవీ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గుంటూరులో రీసెంట్‌గా ఓ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇక మిగిలిన చోట్ల కూడా ఇలాంటి ఈవెంట్లు జరిగేలా ఉన్నాయి. అయితే గుంటూరు ఈవెంట్ కోసం కన్నప్ప టీం అంతా కూడా కలిసి ఎయిర్ పోర్టులో ఇలా కనిపించారు. ఈ క్రమంలో సప్తగిరితో విష్ణు, మోహన్ బాబు ఓ ఆట ఆడుకున్నట్టుగా కనిపిస్తోంది.

అసలే మోహన్ బాబు, మంచు విష్ణు తమ తోటి ఆర్టిస్టులతో చేసే సరదా పనులు, ఫన్ గురించి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్ పోర్టులో ఇలా సప్తగిరి కనిపించడంతో మంచు విష్ణు కౌంటర్ వేశారు. నువ్వు ఈవెంట్‌కి రావని చెప్పారే? అని మోహన్ బాబు కౌంటర్ వేశారు. ఎవరు అలా చెప్పారు.. ఎప్పుడూ నా మీద పడి ఏడుస్తారు అని సప్తగిరి నవ్వుతూనే కౌంటర్లు వేశారు. ఇక ఆ తరువాత మోహన్ బాబు ఏదో అనడం, సప్తగిరి చేతులు పట్టుకుని మొక్కేశారు.

ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఎయిర్ పోర్టులో కన్నప్ప టీం విజువల్స్, మోహన్ బాబు, ఆయన చుట్టూ కన్నప్ప ఆర్టిస్టులు కలిసి ఇలా ఎయిర్ పోర్టులో సందడి చేశారు. ఇక గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మోహన్ బాబు, మంచు విష్ణు మాట్లాడిన మాటలు, కన్నప్ప చిత్ర విశేషాల్ని చెప్పిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ప్రభాస్ గురించి మోహన్ బాబు, మంచు విష్ణు ఎంతో గొప్పగా మాట్లాడారు.

కన్నప్ప మీద విష్ణు అయితే ఎంతో నమ్మకంగా ఉన్నారు. అందుకే ఇంకా ఓటీటీ డీల్స్‌ను క్లోజ్ చేయలేదు. తాను ఎంతో కష్టపడి తీసిన చిత్రాన్ని ఓటీటీ సంస్థలకు ఎందుకు ముందుగా చూపించాలి..? వారు చెప్పిన టైంకి ఎందుకు రిలీజ్ చేయాలి? అని విష్ణు ధీమాను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక కన్నప్ప సినిమా మూడు గంటలకు పైడా నిడివితో రానున్నట్టుగా కనిపిస్తోంది. ఇంకా సెన్సార్ కార్యక్రమాలు అయితే పూర్తి కాలేదు. వీఎఫ్ఎక్స్ కోసం భారీగా ఖర్చు పెట్టామని రాజా సాబ్ కంటే బడ్జెట్ ఎక్కువే అయిందని మంచు విష్ణు మాట్లాడిన మాటలు నెట్టింట్లో బాగానే వైరల్ అయ్యాయి. ఇక ఈ మూవీని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ పాత్రలు హైలెట్ అవుతాయని అంటున్నారు.

# సినిమా చూపించను మామా!!

భారతదేశంలో 'సినిమా' అనేది వినోద సాధనం. అయితే ఇటీవల కాలంలో థియేటర్లకు వచ్చే ఆడియన్స్ సంఖ్య క్రమ క్రమంగా తగ్గిపోతూ వస్తోంది. థియేటర్లకు ప్రేక్షకులు ఎందుకు దూరం అవుతున్నారు? ఒకప్పుడు కళకళలాడే థియేటర్లు ఇప్పుడు వెలవెలబోవడానికి కారణాలేంటి? టికెట్ ధరలు, ఓటీటీల హవా, పర్సంటేజ్ విధానంపై వివాదాలు.. వీటన్నిటి మధ్య థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందా? అసలు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల మధ్య జరుగుతున్న చర్చలేంటి? ఈ సమస్యకు పరిష్కారం దొరికేనా?

'సినిమా'... చీకటి తెరపై వెండి వెలుగులు ప్రసరించి, మనల్ని కనువిందు చేసే ఒక కళారూపం. ఇది కేవలం వినోదాన్ని అందించే సాధనం మాత్రమే కాదు, మన జీవితంలో ఓ భాగం. సినిమా మనల్ని నవ్విస్తుంది.. కన్నీళ్లు పెట్టిస్తుంది.. ఆలోచింపజేస్తుంది.. మూడు గంటలపాటు అన్ని బాధలను మర్చిపోయేలా చేస్తుంది. 'సినిమా' అనేది మన హృదయాలను తాకుతుంది.. మనల్ని భావోద్వేగానికి గురి చేస్తుంది. మన జీవితాలనే ప్రభావితం చేసే శక్తి సినిమాకు ఉంది. గతాన్ని కళ్ళ ముందు నిలబెడుతుంది, వర్తమానాన్ని అందంగా చూపిస్తుంది, భవిష్యత్తును ఊహించేలా చేస్తుంది, మనల్ని సరికొత్త లోకానికి తీసుకెళుంది. అందుకే అలాంటి సినిమాని అందించే 'థియేటర్'తో ప్రేక్షకులకు ఒక ఎమోషనల్ బాండింగ్ ఉంటుంది. కానీ ఇటీవల కాలంలో ఆడియన్స్ కు, థియేటర్లకు మధ్య దూరం పెరుగుతోంది. ఒకప్పుడు బిగ్ స్క్రీన్ పై సినిమా చూసి ఎంజాయ్ చేసే జనాలు.. థియేటర్లకు దూరం అవుతున్నారు. ఎల్లప్పుడూ ప్రేక్షకులతో కళకళలాడే సినిమా హాళ్లు, ఇప్పుడు వెలవెలబోతున్నాయి. దీనిపై ఓ ప్రత్యేక కథనం.

సినిమా అనేది ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం. ఒక కథ 'సినిమా'గా రూపొందడానికి, ప్రేక్షకుల ముందుకు రావడానికి మధ్య చాలా పెద్ద ప్రాసెస్ ఉంటుంది. తెర మీద జరిగే కథే అందరికీ కనిపిస్తుంది కానీ, తెర వెనుక జరిగే అసలు తతంగం గురించి సాధారణ ప్రేక్షకులకు తెలియదు. సినిమా తీయడం ఎంత కష్టమో.. దాన్ని థియేటర్లలోకి తీసుకురావడం అంత కంటే కష్టం. నిజానికి మేకర్స్ కు అసలు సినిమా కనిపించేది అక్కడే. కోటాను కోట్లు ఖర్చు చేసి తీసిన చిత్రమైనా.. దాన్ని సరిగ్గా రిలీజ్ చేసుకోలేకపోతే నిర్మాతలకు దిమ్మ తిరిగి బొమ్మ కనిపిస్తుంది.

## తెర వెనుక ఇంత 'కథ' ఉందా?

సినిమా కోసం 24 క్రాఫ్ట్స్ పనిచేస్తాయి. ఇందులో డెవలప్మెంట్, ప్రీ-ప్రొడక్షన్, ప్రొడక్షన్, పోస్ట్-ప్రొడక్షన్ వంటి నిర్మాణ దశలు కీలక పాత్ర పోషిస్తాయి. నిర్మాణ సంస్థ, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, మార్కెటింగ్ పబ్లిసిటీ, థియేటర్ యజమానులు/ఎగ్జిబిటర్లు, సెన్సార్ బోర్డు, డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్లు.. ఇలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఒక సినిమా విజయవంతంగా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఎలాంటి అడ్డంకులు లేకుండా సినిమా థియేటర్లలో రిలీజ్ చేయడం వెనుక డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ కృషి ఎంతో ఉంటుంది. అందుకే వీరిని మేకర్స్ కు, ప్రేక్షకులకి మధ్య వారధులుగా పేర్కొంటారు.

## డిస్ట్రిబ్యూటర్లు అంటే ఎవరు?

'సినిమా'ను నిర్మాత నుంచి కొనుగోలు చేసి, దానిని థియేటర్లకు చేరవేసే వ్యక్తులు లేదా సంస్థలను 'డిస్ట్రిబ్యూటర్లు' అంటారు. వీరు సినిమాను మార్కెటింగ్ చేయడంలో, ప్రమోట్ చేయడంలో, థియేటర్లలో సినిమాని రిలీజ్ చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారు. ప్రొడ్యూసర్స్ నుంచి సినిమా థియేట్రికల్ హక్కులను తీసుకోవడమే కాదు.. ఆ సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పబ్లిసిటీ, ప్రమోషన్ కార్యక్రమాలు చేపడతారు. సినిమాను ప్రదర్శించడానికి ఎగ్జిబిటర్లతో ఒప్పందాలు కుదుర్చుకొని థియేటర్లను ఫిక్స్ చేస్తారు. నిర్మాతలకు పెట్టుబడి తిరిగి వచ్చేలా చూడటంలో కీలకంగా వ్యవహరిస్తారు.



## ఎగ్జిబిటర్లు అంటే ఎవరు?

సినీ భాషలో ఎగ్జిబిటర్లు అంటే థియేటర్ యజమానులు లేదా సినిమా హాళ్లను లీజుకు తీసుకునే వ్యక్తులు. వీరు డిస్ట్రిబ్యూటర్ల నుంచి సినిమాలను తీసుకొని థియేటర్లలో ప్రదర్శిస్తారు. మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎగ్జిబిటర్ల పరిధిలోకి వస్తాయి. థియేటర్ల నిర్వహణ, సౌకర్యాలు, సౌండ్ సిస్టమ్, స్క్రీన్ నాణ్యత వంటివి చూసుకుంటారు. ప్రేక్షకులకు సినిమా టికెట్లను విక్రయించి, వచ్చిన కలెక్షన్స్ వివరాలను పంపిణీదారులు చేరవేస్తారు. టికెట్ల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం డిస్ట్రిబ్యూటర్లతో పంచుకుంటారు. ఈ విషయం మీదనే గత కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో వివాదాలు జరుగుతున్నాయి.

## ఎగ్జిబిటర్ల సమస్య ఏంటి?

టాలీవుడ్ లో రెంటల్ సిస్టమ్, పర్సంటేజీ విధానం ద్వారా సినిమాలను రిలీజ్ చేస్తూ ఉంటారు. మల్టీప్లెక్స్‌లలో పర్సంటేజ్ విధానం ఉంటే.. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో మాత్రం రెంట్ లేదా పర్సంటేజ్ విధానం నడుస్తోంది. ఏదైనా సినిమాకి మొదటి వారం మంచి రెవెన్యూ వస్తే రెంట్ ఇస్తున్నారు.. సెకండ్ వీక్ లో కలెక్షన్లు తగ్గిన తర్వాత పర్సంటేజ్ ఇస్తున్నారు. అయితే దీని కారణంగా తాము ఆదాయాన్ని కోల్పోతున్నామని ఎగ్జిబిటర్స్ భావిస్తున్నారు. అందుకే రెంట్ ప్రాతిపదికన థియేటర్లలో సినిమాలు విడుదల చెయ్యకుండా, మల్టీప్లెక్స్ తరహాలోనే వసూళ్లలో పర్సంటేజీ ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ అంశం మీదనే డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్, ప్రొడ్యూసర్స్ గత కొన్నాళ్లుగా చర్చలు జరుపుతున్నారు.

## 25 ఏళ్లుగా పరిష్కారం కోసం ప్రయత్నాలు..

నిజానికి సింగిల్ స్క్రీన్ థియేటర్స్ సమస్య ఇప్పుడు కొత్తగా మొదలైంది కాదు. 25 ఏళ్ల నుంచే ఈ సమస్య కొనసాగుతోంది. కోవిడ్ పాండమిక్ తర్వాత థియేటర్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైందనేది వాస్తవం. గడిచిన నాలుగేళ్లలో ఎన్నో సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూతబడిపోయాయి. మరికొన్ని సినిమా హాళ్లు కళ్యాణ మండపాలుగా మారిపోయాయి. అయితే పర్సంటేజ్ సిస్టమ్ వల్ల సినీ ఇండస్ట్రీకి చాలా మేలు జరుగుతుందని, ఆ విధానం లేకపోవడం వల్ల సగటు నిర్మాత తీవ్రంగా నష్టపోతున్నాడని ఇటీవల ఆర్ నారాయణమూర్తి భిప్రాయపడ్డారు.

భారతదేశంలో సినిమా అనేది సామాన్య ప్రేక్షకుడికి వినోదం. మాల్స్, మల్టీప్లెక్స్ లు వచ్చిన తర్వాత సింగిల్ థియేటర్లకు ఉనికి లేకుండా పోతుంది. ఒకప్పుడు తెలంగాణలో 500 ఉన్న థియేటర్లు ఇప్పుడు 200కు పడిపోయాయి. ఆంధ్రాలో 500కుపైగా ఉన్న సింగిల్ స్క్రీన్ 300కు తగ్గాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లు లేకపోతే సాధారణ ప్రేక్షకుల పరిస్థితి ఏంటి?. మాల్స్ లో బీభత్సమైన ధరలు ఉంటున్నాయి. పాప్ కార్న్ తింటే 500 రూపాయలా?, డ్రింక్ తాగితే 200 రూపాయలా?. ఇలా అయితే సగటు ప్రేక్షకులు ఎలా సినిమా చూడగలుగుతారు?, ఏ రకంగా సినిమా థియేటర్లకు వస్తారు?. ఈ విధానాలతో వినోదాన్ని సగటు మనిషికి దూరం చేస్తున్నారు. సింగిల్ థియేటర్లను బతికించుకోవాలి. దాని కోసం పర్సంటేజ్ విధానం కావాలి.

## థియేటర్లలో ఆడియన్స్ పర్సంటేజీ పెంచాలి..

ఇండస్ట్రీలో ఏర్పడిన సమస్యలకు ప్రధాన కారణం.. రోజు రోజుకూ సినిమాలు చూడటానికి థియేటర్లకు వచ్చే జనాల సంఖ్య తగ్గిపోవడం అనే అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. రెంట్లు, పర్సంటేజీలు, షేర్లు కంటే.. థియేటర్లలో ఆడియన్స్ పర్సంటేజీ పెంచే విషయంపై ఆలోచన చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే మాట వినిపిస్తోంది. ప్రేక్షకులు సినిమాలు చూడటానికి థియేటర్లకు రావడం తగ్గిపోయిందని, ఆక్యుపెన్సీ పెరిగితే అన్ని సమస్యలు తీరిపోతాయని నిర్మాత ఎస్కేఎన్ ఆ మధ్య మీడియా మీట్ లో అన్నారు. మార్నింగ్ షోలకు వచ్చే ఆడియన్స్ తగ్గిపోతున్నారు. ఈవెనింగ్ షో, వీకెండ్స్‌లకు ఆడియన్స్ వస్తున్నారు. అన్ని రోజులు ఒకే రేట్స్ ఉండటం వల్ల కొంతమంది దూరం అవుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే ఫ్లెక్సిబుల్ రేట్లు పెట్టి ఎక్కువ మందిని రప్పించగలమా? వీకెండ్స్ లో కాస్త ఎక్కువ ధరలు పెట్టి, స్టూడెంట్స్ ను రప్పించాడనికి వీక్ డేస్ లో తగ్గిస్తే ఎలా ఉంటుంది? వంటి విషయాలపై దృష్టి పెడితే బాగుంటుంది'

## అధిక టికెట్ ధరలు..

ప్రేక్షకులు థియేటర్లకు దూరమవ్వడానికి అధిక టికెట్ ధరలు, క్యాంటీన్లలో స్నాక్స్ రేట్లు, పైరసీ భూతం, ఓటీటీ వేదికలు ప్రధాన కారణమే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. భారీ బడ్జెట్ సినిమాలు తీసిన నిర్మాతలు.. ప్రభుత్వాల నుంచి ప్రత్యేక అనుమతులు టికెట్ రేట్లు తెచ్చుకోవడాన్ని మనం చూస్తున్నాం. డబ్బులు ఎక్కువ ఖర్చు పెట్టాం కాబట్టి, టికెట్ ధరలు కూడా దానికి తగ్గట్టుగానే ఉంటేనే పెట్టుబడి వెనక్కి వస్తుందనేది మేకర్స్ ఆలోచన. అందుకే టికెట్ రేట్లు పెంచేసి, మొదటి రెండు వారాల్లోనే కలెక్షన్స్ రాబట్టాలని చూస్తున్నారు.

## కీలకంగా మారిన ఓటీటీ డీల్స్..

మరోపక్క ఈరోజుల్లో ఎంత పెద్ద సినిమా అయినా, పెద్ద హీరోలు నటించిన బ్లాక్ బస్టర్ హిట్టయిన చిత్రమైనా నెల తిరక్కుండానే డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లోకి వచ్చేస్తోంది. భారీ బడ్జెట్ సినిమాలకు ఓటీటీ డీల్స్ కీలకంగా మారడంతో, ఫిలిం మేకర్స్ ఫ్యాన్సీ రేటుకి డిజిటల్ రైట్స్ విక్రయిస్తున్నారు. ఓటీటీ సంస్థలు ఫిక్స్ చేసిన డేట్ ప్రకారమే థియేటర్లలో సినిమాని రిలీజ్ చేసే పరిస్థితి వచ్చింది. ఎలాగూ థియేటర్లకు జనాలు రావడం లేదు కాబట్టి, ఎర్లీ స్ట్రీమింగ్ ద్వారా ఎక్కువ డబ్బులు రాబడుతున్నాం అనేది నిర్మాతల వాదన.

శుక్రవారమే కొత్త సినిమాలు, శుక్రవారమే ఓటిటి విడుదలలు, శుక్రవారమే రీరిలీజులు అనే విధంగా కాకుండా.. వేర్వేరు రోజుల్లో సినిమాలను ప్లాన్ చేసుకోవాలని సినీ విశ్లేషకులు సూచిస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా టికెట్ రేట్లు పెట్టి, కనీసం రెండు నెలల తర్వాతే ఓటీటీకి వస్తే మళ్ళీ ఎప్పటిలాగే థియేటర్లకు శోభ తిరిగి వస్తుందనే అభిప్రా యాలు వ్యక్తం చేస్తున్నారు. థియేటర్లకు ఆడియన్స్ వచ్చే కల్చర్ పెరిగితే.. ఆటోమేటిక్ గా ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్లకి మేలు జరుగుతుందని భావిస్తున్నారు. లేదంటే ఇండస్ట్రీకి గడ్డుకాలమే అని గట్టిగా హెచ్చరిస్తున్నారు. సినిమా అంటే అభిరుచితో థియేటర్లు కట్టుకున్నారు. సినిమా తల్లినే నమ్ముకున్నవాళ్లు. సినిమా థియేటర్ దేవాలయం. ఆ దేవాలయాలు బాగుండాలి. ఇవాళ ఎన్ని దేవాలయాలు కళ్యాణ మండపాలు అవుతున్నాయి, ఎన్ని దేవాలయాలు ఇవాళ మూతపడిపోతు న్నాయి. విధానంలో లోపాలే ఇందుకు కారణం. 'చిన చేపను పెద చేప... చిన మాయ ను పెను మాయ..అది స్వాహా ఇది స్వాహా' అని పింగళి నాగేంద్ర 'మాయాబ జార్'లో చెప్పినట్లుగా కార్పొరేట్ శక్తులు థియేటర్లను ఆక్రమించేస్తున్నాయి. పర్సంటేజ్ విధానం ఉంటేనే చిన్న నిర్మాతలు, థియేటర్ల యజమానులు బాగుంటారు.



## బడ్జెట్ పెరగడానికి హీరోలే కారణమా?

సినిమా బడ్జెట్ పెరగడానికి హీరోల రెమ్యునరేషన్లు కారణమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈరోజుల్లో స్టార్ హీరోల పారితోషికాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సినిమా సినిమాకి పెంచుకుంటూ పోతున్నారు. నిర్మాతలు బడ్జెట్ లో ఎక్కువ శాతం హీరో రెమ్యునరేషనే కే కేటాయిస్తున్నారు. బడ్జెట్ పెరిగింది కాబట్టి, దాన్ని వెనక్కి తెచ్చుకోవడానికి టికెట్ రేట్లు పెంచి సాధారణ ప్రేక్షకుడి జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. ఎర్లీ ఓటీటీ స్ట్రీమింగ్ కి ఇచ్చి జనాలను థియేటర్లకు దూరం చేస్తున్నారు. ప్రేక్షకులు రాకపోవడంతో చివరకు ఎగ్జిబిటర్స్ నష్టపోతున్నారు. ఇలా ఇదంతా ఒక సైకిల్ మాదిరిగా జరుగుతోంది. అయితే పెద్ద హీరోలు ఏడాదికి రెండు సినిమాలు తీస్తే ఈ సమస్యలు ఏమి ఉండవనే మాట డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిటర్ సెక్టార్స్ నుంచి వినిపిస్తోంది

ఎగ్జిబిటర్స్, ప్రొడ్యూసర్స్ గ్రహించవలసింది, కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజ్ సిస్టం కాదు.. ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడం ఎలా అని! ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావలా.. నాది పావలా అని కొట్టుకోవడం కాదు.. మునుపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచిం చాలి. సినిమా విడుదలైన 28 రోజుల్లోపే ఓటిటికి ఇవ్వాలి అనే ట్రెండ్ కొనసాగితే.. రాబోయే నాలుగైదు ఏళ్లలో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూసుకుపోతాయి. ఈ విషయం పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకు ఒక సినిమా మూడు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తూ పోతే థియేటర్ల నుంచి ప్రేక్షకులు కూడా దూరమై పోతారు. ఆ రెండు మూడేళ్లలో చాలామంది థియేటర్ ఓనర్స్ వాటిని మెయింటైన్ చేయలేక మూసేస్తారు. పెద్ద హీరోలందరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. సింగిల్ స్క్రీన్స్ మూత పడినట్లైతే, మీ సినిమాకి వచ్చే ఆదాయం కేవలం 43% మాత్రమే.

బన్నీవాసు



## థియేటర్లకు దూరమవుతున్న సామాన్య ప్రేక్షకులు..

కానీ ఇక్కడ అధిక టికెట్ రేట్లు, ఎర్లీ ఓటీటీ స్ట్రీమింగ్ కారణంగా థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోతూ వస్తోంది. విచ్చలవిడిగా ధరలు పెంచడం వల్ల సామాన్యులకు సినీ వినోదం భారంగా మారుతోంది. ఇది పరోక్షంగా పైరసీని ఎంకరేజ్ చేసేలా చేస్తోంది. దీనికి తోడు మూడు నాలుగు వారాలకే ఓటీటీలోకి వస్తుండటంతో.. అంత ఖర్చు చేసి థియేటర్లకు వెళ్లడం ఎందుకులే అని ఆలోచించే పరిస్థితి వచ్చింది. ఇది డిస్ట్రిబ్యూటర్ల ఆదాయాన్ని తగ్గించడమే కాదు, థియేటర్ల యజమానులకు నష్టాలను తెచ్చిపెడుతోంది. ఈ నేపథ్యంలో హిందీ, తమిళంలో మాదిరిగానే తెలుగులోనూ కచ్చితంగా 8 వారాల తర్వాతే సినిమా ఓటీటీలోకి వచ్చేలా డీల్స్ కుదుర్చుకోవాలనే డిమాండ్ తెర మీదకు తీసుకొస్తున్నారు.

పెద్ద నిర్మాతలు కోట్లు ఖర్చు పెట్టి సినిమాలు తీస్తున్నారు. వాళ్లకు డబ్బుంది, పెడుతున్నారు. కానీ సినిమాకు చాలా ఖర్చైంది కాబట్టి విడుదల కు ముందు టికెట్ ధరలు పెంచితే మేం లాభ పడతామని అనుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా వాటిని ఆమోదించడం వల్ల సగటు చిత్రాలకు, సినీ పరిశ్రమకు, ప్రేక్షకులకు తీరని నష్టం జరుగుతోంది. పేద వాడు, డబ్బున్నవాడు ఇద్దరూ సినిమా చూడాలనుకుంటారు. డబ్బులు న్నవాళ్లు హ్యాపీగా సినిమా చూస్తారు. పేదవాడు మాత్రం అప్పు చేసి సినిమా చూడాల్సి వస్తోంది. కనీసం రూ.1000 నుంచి రూ.1500 ఉంటే గానీ ఇవాళ సినిమా చూడలేకపోతు న్నారు. ప్రేక్షకుడికి చవకగా దొరికే సినిమా.. ఇవాళ చాలా ఖరీదుగా మారింది. భారీ సినిమాలు తీస్తున్నాం అని ప్రేక్షకుడి మీద రుద్దితే ఎలా?

ఆర్ నారాయణ మూర్తి

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,